క్లుప్తంగా

నేటి నుంచి గ్రామసభలు

బోయినపల్లి: మండలంలోని గ్రామాల్లో ఈనెల 30 నుంచి డిసెంబర్ 5 వరకు ఉపాధిహామీ పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భీమ జయశీల, ఈజీఎస్ ఏపీవో వనం సబిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న మర్లపేట, మాన్వాడ, దుండ్రపల్లి, అనంతపల్లి, బూర్గుపల్లి, డిసెంబర్ 1న మల్కాపూర్, జగ్గారావుపల్లి, మల్లాపూర్, గుండన్నపల్లి, 2న దేశాయిపల్లి, కొత్తపేట, 3న తడగొండ, కొదురుపాక, కోరెం, రత్నంపేట, రామన్నపేట, నర్సింగాపూర్, నీలోజిపల్లి, డిసెంబర్ 5న బోయినపల్లి, విలాసాగర్, స్తంభంపల్లి, వరదవెల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల్లో గ్రామసభలుంటాయన్నారు. 6న బోయినపల్లిలో మండలస్థాయి సోషల్ ఆడిట్ సభ ఉంటుందని తెలిపారు.

గృహహింసపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న అంజలి

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు గృహహింసపై అవగాహన కలిగి ఉండాలని సఖీ కేంద్రం కౌన్సిలర్ అంజలి సూచించారు. ఎల్లారెడ్డిపేటలోని జూనియర్ కాలేజీ విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు చంద్రమౌళి, భూమక్క, బి.కవిత, గౌతమి, సీహెచ్ ప్రవళిక పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో ఉపాధిహామీలో భాగంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం మాట్లాడుతూ.. రాగట్లపల్లి వెళ్లే మార్గంలో పంచాయతీ రాజ్ రోడ్డు నుంచి నల్ల పోచమ్మ ఆలయం వరకు ఈ రోడ్డు నిర్మిస్తారని తెలిపారు. రూ.35లక్షల వరకు సీసీ రోడ్డుకు మంజూరు చేసినట్లు చెప్పారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, కార్యదర్శి జాఫర్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు నిమ్మ నారాయణరెడ్డి, మోతె నరసింహారెడ్డి, దొమ్మాటి రాజు, షాదుల్లా, నిమ్మ మల్లారెడ్డి, లద్దునూరి హనుమాండ్లు పాల్గొన్నారు.

'విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం'



మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

వేములవాడఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటుందని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడలో శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లోని హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదన్నారు. గురుకుల హాస్టళ్లలోని విద్యార్థుల మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. రాజు, మధు, ప్రసాద్, రంజిత్ తదితరులున్నారు.

దీక్షా దివస్‌కు తరలిన నాయకులు

తంగళ్లపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం దీక్షా దివస్‌కు తంగళ్లపల్లి నుంచి బీఆర్‌ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, నాయకులు మాట్ల మధు, కొండ సంతోష్, కొత్త రవికుమార్ తదితరులున్నారు.

ప్రజాపాలన కళాయాత్ర

వీర్నపల్లి: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కళాయాత్ర శుక్రవారం మండల కేంద్రంతోపాటు గర్జనపల్లి, వన్‌పల్లి గ్రామాల్లో నిర్వహించారు. పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేశ్, పూదూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ఎల్లారెడ్డిపేట: దుమాల, రాచర్లగొల్లపల్లి, బండలింగంపల్లి గ్రామాల్లో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అందె సతీశ్, హన్మంతు, కదిరే శ్రీనివాస్, ధర్మారం, సతీశ్, మాధవరెడ్డి, డాక్టర్ బాలయ్య, రాజం, ఎల్లయ్య, రాజయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కోనరావుపేట: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గురజాల శ్రీధర్, బాలమణి, మ్యాకల కవిత, కస్తూరి నర్సవ్వ, కస్తూరి పద్మ, కస్తూరి పుష్పల తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులో ధాన్యం



వేములవాడరూరల్: వేములవాడ నుంచి హన్మాజీపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ఒక పెట్రోల్ బంక్ ఉంది. ఈ బంక్ వద్ద వాహనాలు పెట్రోల్ కోసం రాత్రి, పగలు వస్తూ పోతుంటాయి. ఆ ప్రాంతంలో వరి ధాన్యాన్ని ఆరబెట్టారు. రాత్రి సమయంలో వరి ధాన్యం కనిపించక ఏదైనా సంఘటన జరిగితే బాధ్యులెవరని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

వాహనాలతో భక్తులకు తిప్పలు



వేములవాడ: కార్తీక మాసం సందర్భంగా వేములవాడ రాజన్నకు భక్తుల సందడి కొనసాగుతోంది. కొద్ది రోజులుగా ఆలయ భద్రతా సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడంతో బైక్‌లు, కార్లు యథేచ్ఛగా ఈవో కార్యాలయం వరకు వస్తున్నాయి. దీంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో జిల్లా ఎస్పీ హెచ్చరించడంతో వాహనాలన్నీ పార్కింగ్ స్థలం వరకే పరిమితమయ్యాయి. ఈక్రమంలో ఉద్యోగులు, నిత్యం విధులు నిర్వహించేవారికి అనుమతివ్వాలని ఈవో కోరడంతో.. కాస్త సడలింపు లభించింది. దీంతో అన్ని వాహనాలు యథేచ్ఛగా ఈవో కార్యాలయం వరకు వస్తున్నాయి.

గోమాత పూజలు



ముస్తాబాద్: కార్తీక మాసం బహుళ చతుర్థి సందర్భంగా ముస్తాబాద్‌లో పలువురు భక్తులు గోమాత పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకుడు చందా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సనాతన సంస్కృతి, సంప్రదాయాలకు గోమాత పేరుగాంచిందన్నారు. గోవులకు ఆహారమందించారు. ఈ కార్యక్రమంలో మురికి వెంకన్న, శ్రీనివాస్, సంతోష్, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు

కోనరావుపేట: తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే భారీగా నిధులు ఖర్చు చేసిందని, దాదాపు రూ.54,280కోట్లతో వివిధ పథకాలను అమలు చేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 44 మందికి రూ.14.30లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీంపాషా, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు చారి, చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణి, గోపాల్, బొర్ర రవి, దేవరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మరిమడ్ల ఏకలవ్య



కోనరావుపేటలో చెక్కులు అందించిన విప్ ఆది శ్రీనివాస్

మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గజ్జెల అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రిన్సిపాల్ ఆర్‌ఎస్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

రుద్రంగి: మానాల గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవానికి విప్ ఆది శ్రీనివాస్, టీఎస్ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి హాజరయ్యారు. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, రుద్రంగి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూం జలపతి, గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, ఎర్రం గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ మంజూరుపై హర్షం

వేములవాడరూరల్: లోవోల్టేజీ సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న నూకలమర్రి గ్రామానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సబ్ స్టేషన్ మంజూరు చేశారు. ఎన్నికల సమయంలో గ్రామస్తుల కోరిక మేరకు హామీ ఇచ్చిన ఆయన.. ఎట్టకేలకు రూ.2.33కోట్లు మంజూరు చేసి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామస్తులు, ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టర్‌పై కేటీఆర్ వ్యాఖ్యలు అవివేకం

- బీఆర్‌ఎస్ దోపిడీని అడ్డుకుంటున్నారని నిందలు
- సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌పై ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఐఏఎస్ అధికారి కలెక్టర్‌గా వచ్చి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. కానీ జిల్లాలో కొందరు అధికారులు మాత్రం కేటీఆర్ చెప్పుచేతల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో అధికారులు ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలని, పాత జ్ఞాపకాలు మర్చిపోలేని పరిస్థితిలో ఉంటే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. కేటీఆర్ అండ్ పార్టీ దోపిడీకి అడ్డుకట్ట వేస్తున్నాడనే కలెక్టర్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నాడని ఇది సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులకు మా ప్రభుత్వం గౌరవం కల్పిస్తుందన్నారు. కేటీఆర్ దండుపాళ్యం భూమి వివాదాలు బయటకు వస్తుంటే ఏం జరుగుతుందోనని భయాందోళనతో విచక్షణ కోల్పోయి కలెక్టర్‌పై దురుసుగా మాట్లాడుతున్నాడన్నారు. ఎమ్మెల్యేగా కేటీఆర్‌ను సిరిసిల్ల ప్రజలు గెలిపిస్తే సిరిసిల్ల ప్రజలకు అండగా ఉండి అభివృద్ధికి బాటలు వేయాలని ఈ విషయంలో పక్క నియోజకవర్గంలోని ఆది శ్రీనివాస్‌ను చూసి నేర్చుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ నేతలు ఇకనైనా నీ చిల్లర చేష్టలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాముని వనిత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, కౌన్సిలర్ రెడ్యానాయక్, గడ్డం నర్సయ్య, కల్లూరి చందన, శరణ్య, చంద్రకళ పాల్గొన్నారు.

పడి పూజకు హాజరైన కేకే

సిరిసిల్లకల్చరల్: వెంకంపేటలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో అయ్యప్పస్వామి మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వామి రాచ విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజకు ప్రత్యేక అతిథిగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి హాజరయ్యారు.

కేకేను విమర్శించడం తగదు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని విమర్శించడం కేటీఆర్‌కు తగదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడ్డం నర్సయ్య, కాముని వనిత, ఆకునూరి బాలరాజు, ఆడెపు చంద్రకళ, ప్రభాకర్, బీమారం శ్రీనివాస్, గుండ్లపెల్లి గౌతమ్ రెడ్యానాయక్, తాటిపాముల దామోదర్, నేరెళ్ల శ్రీకాంత్, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలివ్వండి

సిరిసిల్ల: సొంత స్థలమున్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ కోరారు. శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం రమణ, సూరం పద్మ, అన్నల్‌దాస్ గణేశ్, ఎలిగేటి రాజశేఖర్, బెజుగం సురేశ్, వడ్నాల వీరేశం, మోర తిరుపతి, నల్ల బాలు, దాసరి రూప, గట్ల స్వప్న పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు నిర్మాణానికి ప్రణాళిక

ముస్తాబాద్: పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ తలారి రాణి అన్నారు. ఏఎంసీ పాలకవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోడౌన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. కూలిన ప్రహరీ, సీసీ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. వైస్ చైర్మన్ రాంరెడ్డి, కార్యదర్శి హరినాథ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సన్మానం

వేములవాడ: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన కనికరపు రాకేశ్, చైర్మన్ రొండి రాజు, డైరెక్టర్ గణేశ్‌ను కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు మధిర రవీందర్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏకుల రాజనర్సు, నాయకులు ఏకుల రమేశ్, సిలువేరి సత్యనారాయణ, మదిరె గంగాధర్, పర్ల రాజు, మొలుగూరి కుమారస్వామి, సూరినీడ బాలయ్య, పిట్టల కనకయ్య, ఎనగందుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



రాకేశ్, రాజు, గణేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కోనరావుపేట: వెంకట్రావుపేట గ్రామంలో గ్రూప్–4 ఉగ్యోగాలు సాధించిన మారుపాక బాలకిషన్, బైరగోని సాయి, కదిరె అరుణ్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

వీర్నపల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా అబ్దుల్ వాజిద్

వీర్నపల్లి: మండల పరిషత్ అభివృద్ధి ఇన్‌చార్జి అధికారిగా అబ్దుల్ వాజిద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవోగా పని చేసిన రఘురాం జీవిఆర్‌డీలో జూనియర్ ఫ్యాకల్టీకి బదిలీ అయ్యారు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సాయివర్మ

ఇల్లంతకుంట: జవారిపేట గ్రామానికి చెందిన సాయివర్మను మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు నియోజకవర్గ అధ్యక్షుడు అనంతగిరి వినయ్‌కుమార్ తెలిపారు.

రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లో నగదు

సిరిసిల్లకల్చరల్: రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన ధాన్యం డబ్బులు మూడు రోజుల్లోపే వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని సిరిసిల్ల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప అన్నారు. శుక్రవారం సర్దాపూర్‌లో మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కమిటీ ఉపాధ్యక్షుడు నేరెళ్ల నర్సయ్య, సభ్యులు నక్క నర్సయ్య, పొన్నాల పర్శరాములు, ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అనుముల శైలజ, కల్లెపల్లి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ముస్తాబాద్: గూడెం గ్రామంలోని శ్రీసత్యనారాయణస్వామి పురాతన ఆలయ జీర్ణోద్ధరణకు కురుమ సంఘం శుక్రవారం విరాళమిచ్చింది. ఆలయ కమిటీ సభ్యులకు రూ.25వేల నగదును నాయకులు అందించారు.



వేములవాడరూరల్: లింగంపల్లి గ్రామ మార్కెట్ యార్డులో వేసిన స్తంభాలను నెలల తరబడి సరిచేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ అవసరాల కోసం సెస్ అధికారులు స్తంభాలను పంపించారు. కానీ వాటిని సరిచేయకపోవడంతో నేలపైనే తుప్పుపట్టిపోతున్నాయి. రూ.వేలతో స్తంభాన్ని పంపిస్తే గ్రామస్తులు, సెస్ అధికారులు నిర్లక్ష్యంగా వదిలివేశారనే ఆరోపణలున్నాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాకేశ్‌రెడ్డి, ఏఈ, వేములవాడ రూరల్, సెల్ నం.: 9440814073

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626


సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సీఐ జి.వెంకటేశ్వర్లు అన్నారు. నిమ్మపల్లిలో శుక్రవారం సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి, గ్రామస్తులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బెల్టుషాపుపై దాడి

తంగళ్లపల్లి: రాళ్లపేట గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న దాబా బెల్టుషాపులో శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. అక్రమంగా నిల్వ చేసిన రూ.14,870 విలువైన మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. ఎస్సై దాస సుధాకర్ పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	02	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	03	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

చర్మ వ్యాధులపై అవగాహన

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం సిరిసిల్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత చర్మ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ప్రముఖ చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ అస్మా అంజుమ్ విద్యార్థినులకు చర్మ వ్యాధులపై అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ సిరిసిల్ల ప్రెసిడెంట్ బచ్చు భానుచందర్, సెక్రటరీ డాక్టర్ దోర్నాల



మాట్లాడుతున్న చర్మ వ్యాధి నిపుణుడు

శ్యామ్‌సుందర్‌రెడ్డి, పీడీజీ అనంతుల శివప్రసాద్, జోన్ చైర్మన్ మడుపు నవీన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రెహానా ఇఫ్రాత్ పాల్గొన్నారు.

గణిత ప్రతిభా పోటీలకు ఎంపిక

బోయినపల్లి: కొదురుపాక హైస్కూల్‌లో తెలంగాణ గణిత ఫోరం(టీఎంఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్షలో విజేతలైన ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి ప్రతిభా పోటీలకు ఎంపికయ్యారు. హైస్కూల్, కేజీబీవీ విభాగంలో ఎ.అభిరామ్, మాన్వాడ, కె.పవన్, కొదురుపాక, డి.అన్వేశ్, నర్సింగాపూర్, గురుకుల, మోడల్ స్కూల్ విభాగంలో వి.ఆదిత్య, కె.విరాట్‌చారి టీజీడబ్ల్యూఆర్‌ఎస్, బోయినపల్లి, ఎం.రిషి, మోడల్ స్కూల్ బోయినపల్లి ఎంపికయ్యారు. ఎంఈవో ఎన్.శ్రవణ్‌కుమార్, హెడ్ మాస్టర్ బి.ఉషారాణి, టీఎంఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.కళాసాగర్‌రావు, కె.మధుసూదన్ పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ముస్తాబాద్: మండలస్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభాపాటవ పోటీల్లో పోతుగల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ స్థానంలో రాగుల చరణ్, తృతీయ స్థానంలో లకావత్ గణేశ్ నిలిచారు.

చర్యలు తీసుకోవాలి

ఇల్లంతకుంట: ముఖ్యమంత్రిపై ఇల్లంతకుంట వాట్సాప్ గ్రూపుల్లో బీఆర్‌ఎస్ మండల నాయకులు అసభ్యకరమైన పోస్టింగులు పెట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గ యువజన అధ్యక్షుడు అనంతగిరి వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఇల్లంతకుంట పట్టణ అధ్యక్షుడు మామిడి నరేశ్, మైనారిటీ మండల అధ్యక్షుడు జమాల్, నాయకులు బద్దం ఎల్లారెడ్డి, గొడుగు నరసయ్య, ఒగ్గు రమేశ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

వేములవాడఅర్బన్: రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం, మరికొందరు మృతిచెందడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపును విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ కోరారు.

రైతు ప్రభుత్వం కాంగ్రెస్

ఇల్లంతకుంట: కాంగ్రెస్ ప్రభుత్వం అన్న ప్రకారం రైతు రుణమాఫీ చేసిందని, ఇది రైతు ప్రభుత్వమని మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి అన్నారు. ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం రైతు పండుగ కార్యక్రమం చేపట్టారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందల ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యుత్, సాగునీరు నిర్విరామంగా అందించడంతో రాష్ట్రంలో అత్యధిక ధాన్యం పండిందన్నారు. ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు తాట్ల వీరేశం, మచ్చ రాజేశం, సత్యారెడ్డి, తిరుపతిగౌడ్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: కొదురుపాక రైతువేదిక భవనంలో శనివారం జరిగే రైతు పండుగ వేడుకలకు మండలంలోని రైతులు హాజరు కావాలని ఎంఏవో ప్రణీతారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

గంభీరావుపేట: రైతు పండుగను విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ కోరారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం ఏఎంసీ డైరెక్టర్లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అంజిరెడ్డి, పర్శ హన్మండ్లు, హమీద్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక

గంభీరావుపేట: రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో పాఠశాలకు చెందిన విష్ణుప్రియ, మణిదీప్, వర్ష ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.


వస్త్ర ఉత్పత్తిదారుల సమావేశం

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం కుటీర పవర్‌లూమ్ వస్త్ర ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోనె పరశురాం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకుడు గౌడ వాసు మాట్లాడుతూ.. కుటీర పవర్‌లూమ్ ఉత్పత్తిదారులను ప్రత్యేక కేటగిరిగా గుర్తించి వారికి టెక్స్‌టైల్ పార్కుకు ఆర్వీఎం ఆర్డర్ ఇచ్చిన విధంగా ప్రభుత్వమే నేరుగా బీములు, కోములు ఇవ్వాలని కోరారు. కొండ ప్రతాప్, నాయకులు పాల్గొన్నారు.

స్వెట్టర్లు పంపిణీ

గంభీరావుపేట: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉర్దూ మీడియం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 65 మంది విద్యార్థులకు పాఠశాలలో పని చేస్తున్న శైమరాణా స్వెట్టర్లు ఇచ్చారు.

డైనింగ్ టేబుల్‌పై విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



వేములవాడ: వేములవాడ ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం డైనింగ్ టేబుల్‌పై కూర్చోబెట్టి వడ్డించారు. భోజన ఏర్పాట్లను పీడీ హమీద్ పరిశీలించారు.